క్లుప్తంగా

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మద్దిపూడి: మండలంలో ఖాళీగా ఉన్న 9 గ్రామ వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్.సుదీప బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పన్నూరు క్లస్టర్ సీ10 ఎస్టీ జనరల్, కెల్లంపల్లి సీ4 ఓసీ మహిళ, కెల్లంపల్లి సీ3 బీసీ మహిళ, కాకర్ల సీ9 బీసీ జనరల్, కాకర్ల సీ14 ఎస్సీ జనరల్, చిమట సీ10 ఓసీ మహిళ, కూచిపూడి సీ6 బీసీ మహిళ, మద్దిపూడి సీ4 ఓసీ మహిళ, తంగెళ్ల సీ21 ఎస్సీ జనరల్‌కు కేటాయించినట్లు వివరించారు. 2023 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండి, 35 ఏళ్లలోపు ఉన్న వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పేదలకు వరం వైఎస్సార్ బీమా



బీమా నగదు అందచేస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: వైఎస్సార్ బీమా పథకం పేదలకు వరం లాంటిదని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 6వ వార్డు మాచవరంలో అనారోగ్య సమస్యతో బుధవారం మరణించిన గాయం వెంకటరెడ్డి కుటుంబానికి రూ.10 వేలు వైఎస్సార్ బీమా నగదు చైర్మన్ గఫార్, కౌన్సిలర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. కౌన్సిలర్ పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వెల్ఫేర్ అధికారి ఎం వెంకట నారాయణ, వలంటీర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జీవన ఎరువులతో అధిక దిగుబడి

జరుగుమల్లి: పంట సాగు సమయంలో విత్తన శుద్ధితోపాటు జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వినియోగిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి శైలజారాణి పేర్కొన్నారు. మండలంలోని ఎడ్లూరపాడు, నందనవనం రైతు భరోసా కేంద్రాల పరిధిలోని అన్నదాతలకు పంటల సాగుపై బుధవారం శిక్షణ ఇచ్చారు. విత్తన శుద్ధి, జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. కంది, మినుము, శనగ, పొగాకు, మిరపను ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ పద్ధతులను వ్యవసాయాధికారి డి.యుగంధర రెడ్డి వివరించారు. తెలుగులో ప్రచురించిన సాంకేతిక సమాచార కరదీపికను రైతులకు పంపిణీ చేశారు. సర్పంచ్ రావి శ్రీనివాసరావు, ఎడ్లూరపాడు, నందనవనం వీఏఏలు రామకుమార్‌రెడ్డి, వెంగమాంబ, రైతులు పాల్గొన్నారు.

జిల్లా సాఫ్ట్‌బాల్ జట్టుకు నర్సింగ్ విద్యార్థిని ఎంపిక



అనుష్కను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజశేఖర్

సింగరాయకొండ: స్థానిక ఏఆర్సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన మొదటి సంవత్సరం నర్సింగ్ విద్యార్థిని కళ్లగుంట అనుష్క స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ అండర్-17 జిల్లా బాలికల జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె.రాజశేఖర్ తెలిపారు. బుధవారం కాలేజీలో అనుష్కను అభినందించారు. ఈనెల 28వ తేదీ ఒంగోలులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటుందని పీడీ శంకరరావు తెలిపారు. అనుష్కకు గీతం విద్యా సంస్థల అధినేత లక్ష్మణరావు రూ.2 వేల ఆర్థిక సహాయం అందజేయగా, పీడీ ఎన్‌టీ ప్రసాద్ క్రీడాదుస్తులు బహూకరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే



ఉలవపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట



మాట్లాడుతున్న ఎంపీపీ దంతులూరి ప్రకాశం



లింగంగుంట్లలో మెడికల్ కిట్లు అందజేస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి



వైద్యం చేస్తున్న డాక్టర్ రోహిణి



వగ్గంపల్లెలో వైద్యశిబిరానికి వచ్చిన ప్రజలు



రావులకొల్లులో మందులు అందజేస్తున్న అధికారులు

● ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

ఉలవపాడు: ప్రజల ఆరోగ్య సంరక్షణ బాధ్యత పూర్తిగా ప్రభుత్వమే తీసుకుందని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి అన్నారు. ఉలవపాడులోని 2 వ సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదల ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటుచేసి స్పెషలిస్టు వైద్యులతో నాణ్యమైన చికిత్సను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో 87 శాతం మందికి సంక్షేమంతోపాటు ఆరోగ్యాన్ని కూడా చూస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలద్వారా అందించే పోషకాహారాన్ని ఆయన పరిశీలించారు. ఎంపీపీ వాయల మస్తానమ్మ, ఎంపీడీఓ చెంచమ్మ, ఎంఈఓ ప్రసాదరావు, మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌భాషా, సర్పంచ్ నాగలక్ష్మి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మంచి ఫలితాలు ఇస్తుందని ఎంపీపీ పానుగోటి మౌనిక అన్నారు. మండలంలోని నలదలపూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీడీ రఫీక్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ శిబిరంలో స్పెషలిస్టు వైద్యులతో పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నామన్నారు. నలదలపూరలో 428 మందిని పరీక్షించి 13 మందిని మెరుగైన వైద్యం నిమిత్తం పంపించామన్నారు. తహశీల్దార్ సుందరమ్మ, జెడ్పీటీసీ భారతి, డాక్టర్‌లు శ్రీనివాసరావు, రోహిణి, మురళీకృష్ణ రెడ్డి, సర్పంచ్ దువ్వూరి కృపమ్మ, నాయకులు పాల్గొన్నారు.

గుడ్లూరు: పేదల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష పథకమని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తెట్టు లో సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించాలనే బృహత్తర ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం వైద్య శిబిరం,అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. క్యాంపునకు వచ్చిన ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ భార్గవ్, డాక్టర్ వెంకటేశ్వర్లు వారి సేవలను అభినందిస్తూ ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. డాక్టర్లు రాహుల్‌క్రిష్ణ, సబీహా సుల్తానా, సాయి ప్రియాంక, భార్గవ్, వెంకటేశ్వర్లు 406 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఎంపీపీ పులి రమేష్, సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ వెంకటరమణమ్మ, సీహెచ్‌ఓ భాస్కరరావు, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజమే లక్ష్యం

హనుమంతునిపాడు: ఆరోగ్య సమాజమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. మండలంలోని లింగంగుంట్ల సచివాలయ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల్లో నిర్వహించిన వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ మద్ది రత్తాలు ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో రోగులను పరీక్షించి మందులు అందజేశారు. తహసీల్దార్ ఎస్.హరిబాబు, గ్రామ సర్పంచ్ మద్ది రత్తాలు,వైఎస్ ఎంపీపీలు కొదమల బెంజి,రుద్రపాటి శోభ, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైద్యులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని ఎన్ గొల్లపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రకాశం మాట్లాడుతూ ప్రజారోగ్య రక్షణే ధ్యేయంగా సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో చేయని విధంగా జనగన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వార గ్రామ, వార్డు స్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఆరోగ్య రక్షణ కల్పిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. శిబిరంలో 325 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఏఓ ఫ్రాన్సిస్ బాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, హెల్త్ ఎడ్యుకేటర్ భాస్కర్ రావు, ఎంపీహెచ్‌ఓలు సీహెచ్ కళ్యాణి, ఎస్‌కే జిలాని, బాలు, శ్రీను, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, మహేంద్రారెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్థానిక కాశిరెడ్డి కాలనీలోని సచివాలయంలో బుధవారం ఆరోగ్య సురక్ష పై అవగాహన, సమీక్ష నిర్వహించారు. చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంపై వలంటీర్లు, గృహసారథులతో కలిసి ఇంటింటికి విస్తృత ప్రచారం చేయాలన్నారు.

పామూరు: ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఎంపీడీవో ఊట్ల శ్రీనివాసులు, ఎంపీటీసీ రెక్కల అనితారెడ్డి అన్నారు. మండలంలోని వగ్గపల్లెలో సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య అధ్యక్షతన బుధవారం ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. శిబిరంలో 502 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, ఎంపీటీసీ రెక్కల అనితారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎలికా అచ్చయ్య, శ్రీరాం శ్రీను, సూరిపోగు మాల్యాద్రి, షేక్.నాయబ్‌రసూల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి, సీహెచ్‌ఓలు పాల్గొన్నారు.


ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పొన్నలూరు: రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రావులకొల్లు గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేశ్వరరావు, తాటికొండ వెంకట్రావు, పూనాటి మల్లికార్జున, చిడిపోతు ఆంజనేయులు, పోకూరి రవణయ్య, పూనాటి నరసింహారావు, నూకతోటి వెంకట్రావు, నల్లూరి వెంకట్రావు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

వెలిగండ్ల: వచ్చే శీతాకాల పార్లమెంట్ చివరి సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక నాయకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వచ్చేనెల జరిగే మాదిగల విశ్వరూప మహాసభ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు టి సురేష్‌బాబు, జేపీరాజు లు కోరారు. మండలంలోని వెలిగండ్ల, కంకణంపాడు, అగ్రహారం, జిల్లెళ్లపాడు, మొగళ్లూరు, పి నాగులవరం, పి రాళ్లపల్లి, ఇమ్మడిచెరువు, రంగన్నపల్లి, పలు గ్రామాల్లో బుధవారం పర్యటించి, కరపత్రాలు పంపిణీ చేశారు. గోనా జేమ్సు, కె జకరయ్య,, కె ఇశ్రాయేలు, ఇసాక్, ఆదాము, ఏసేబు, పాల్గొన్నారు.

పూర్తి నష్టపరిహారం ఇప్పించాలి



జామాయిల్ తోటను పరిశీలిస్తున్న కనిగిరి ఆర్డీఓ

సీఎస్‌పురం (పామూరు): బెంగుళూరు, కడప, విజయవాడ (బికెవి) రోడ్డులో చెట్లుకోల్పోయిన తమకు పూర్తి నష్టపరిహారం ఇప్పించాలని మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన రైతు కనిగిరి ఆర్డీవో తోట అజయ్‌కుమార్‌ను కోరారు. మండలంలోని ముసునూరు రెవెన్యూ పరిదిలోని అగ్రహారంలో తమ పొలంగుండా ప్రతిపాదిత బీకేవీ రోడ్డులో తమ పొలంలో సుమారు 400 జామాయిల్ చెట్లు కోల్పోతున్నామని, తక్కువ చెట్లకే పరిహారం వచ్చిందని అన్ని చెట్లకు పరిహారం వచ్చేలా చూడాలని రైతుల ఆశం రామయ్య లోకాయుక్తను ఆశ్రయించారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన కనిగిరి ఆర్డీఓ తోట అజయ్‌కుమార్ సిబ్బందితో చెట్లను పరిశీలించి, లెక్కించారు. దీనిపై నివేదికను జిల్లా అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఆశం బాలిరెడ్డి, జానీ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



కాశీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు



నందన మారెళ్ల లో కాళీ రూపాలంకరణలో పూజలు



పెదయిర్లపాడులో అన్నపూర్ణ దేవి అలంకారంలో అమ్మవారు



పామూరులో పార్వతీదేవి అలంకరణలో..



గాయత్రీదేవి అలంకరణలో త్రిముఖదుర్గాదేవి



కందుకూరు అన్నపూర్ణాదేవీ అలంకరణలో వాసవీమాత

కరుణించమ్మా కనకదుర్గమ్మా..

కనిగిరి రూరల్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాల్గవ రోజు అమ్మవారు ప్రత్యేక రూపాలంకరణలో దర్శనమిచ్చారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కాశీఅన్నపూర్ణ దేవి రూపాలంకరణలో పూజలు అందుకున్నారు. నందనమారెళ్ల దేవస్థానంలోని బాలకోటేశ్వరస్వామి దేవస్థానంలో కాళీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

పీసీపల్లి: మండల పరధిలోని పెదయిర్లపాడులో వెలసిన మల్లేశ్వర స్వామి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రాతఃకాలమునే ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

పామూరు: దసరా శరన్నవరాత్రులలో భాగంగా 4వ రోజు పామూరు వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. అర్చకులు తులసీనాథ్, సుమంత్, ఇందుశర్మలు వేదమంత్రాల నడుమ వాసవీ మాత మూలవిగ్రహమూర్తికి, ఉత్సవమూర్తికి విశేష పూజలు నిర్వహించారు.

సీఎస్‌పురం (పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మండలంలోని భైరవకోనలో దసరా శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా బుధవారం నాల్గవరోజు శ్రీత్రిముఖ దుర్గాదేవి అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భైరవకోనలో చండీహోమం, సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, ఈఓ నర్రా నారాయణరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మద్దిపూడి: దేవీ నవరాత్రులను పురస్కరించుకుని స్థానిక శివాలయం, కూచిపూడి రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు బుధవారం బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

మహాలక్ష్మి అలంకరణలో చెట్టు మహాలక్ష్మమ్మ

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్టు మహాలక్ష్మమ్మ దేవస్థానంలో బుధవారం అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని రూపాయి నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మండలంలోని అన్ని ఆలయాల్లో నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మహాలక్ష్మీదేవిగా వల్లూరమ్మ

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ తల్లి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించి పూజలు చేశారు. రాత్రికి అమ్మవారి ఉత్సవం నిర్వహించారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసరావు, ఈఓ రమేష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పూజల్లో పాల్గొన్న కలెక్టర్

వల్లూరమ్మ తల్లిని కలెక్టర్ దినేష్‌కుమార్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసరావు, ఈఓ రమేష్, ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు ఉమాశంకర్ పూర్ణ కుంభంతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ఘనంగా సన్మానించి, అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందించారు. ట్రైనీ ఐఏఎస్ శౌర్యమాన్ పటేల్, తహసీల్దార్ సంజీవరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, సర్పంచ్ వల్లూరి పద్మ, నాయకులు కుందం హనుమారెడ్డి, ఎంపీటీసీ యలసిరి సత్యవాణి, సనగర కోటి, తదితరులు పాల్గొన్నారు.

నాగార్పమ్మ తల్లికి పూజలు

జరుగుమల్లి: జరుగుమల్లిలోని తూర్పుపాలెం ఆలయంలో నాగార్పమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన, అభిషేకాలు చేశారు. దాతల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



కలెక్టర్ దినేష్‌కుమార్ సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, ఈఓ



మహాలక్ష్మి అలంకరణలో కరేడు రాజరాజేశ్వరి దేవి



సింగరాయకొండ చెట్టు మహాలక్ష్మమ్మ



మద్దిపూడిలో బాలా త్రిపుర సుందరీ దేవి రూపంలో ..



జరుగుమల్లిలో ప్రత్యేక అలంకరణలో నాగార్పమ్మ తల్లి

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి



చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న ఆదిలక్ష్మి

మద్దిపూడి: మద్దిపూడి గ్రామంలోని గ్రంథాలయంలో పాఠకులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక గ్రంథాలయాన్ని ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాకు బదిలీ అయినప్పటి నుంచి చాలా గ్రంథాలయాలు తనిఖీ చేశానని, అయితే మద్దిపూడి గ్రంథాలయం పూరాతనమైనదని ఎన్నో విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పాఠకుల సభ్యత్వ నమోదు పెంచాలని ఇన్‌చార్జి లైబ్రేరియన్ సత్యనారాయణకు సూచించారు. గ్రంథాలయానికి రెగ్యులర్ లైబ్రేరియన్, అటెండర్‌ను నియమిస్తామన్నారు.

కొండపి(సింగరాయకొండ): పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ కాసు ఆదిలక్ష్మి పేర్కొన్నారు. కొండపి మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. దసరా సెలవుల సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో చేపట్టిన చదవడం మా కిష్టం కార్యక్రమం విజయవంతంగా సాగుతోందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. గ్రంథపాలకుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

ఉలవపాడు: స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు బుధవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా 38 మంది విద్యార్థుకు చిత్రలేఖన పోటీలు జరిపారు. ముందుగా విద్యార్థులతో పుస్తక పఠనం చేయించారు. సృజనాత్మకత కలిగి ఉన్న పుస్తకాలు, నీతికథలు చదివించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ముగింపు రోజున బహుమతులు అందచేయనున్నట్లు గ్రంథపాలకుడు దాసరికోటేశ్వరరావు తెలిపారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

సింగరాయకొండ: మండలంలోని కలికవాయలో గురువారం ఉదయం 8.30 గంటలకు గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి ఎం చైతన్యకృష్ణ తెలిపారు. అలాగే కొండపి మండలంలోని చిన్నకండ్లగుంట విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద గురువారం ఉదయం 8.30 గంటలకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి పి.అనూష తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.

శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు



వార్డులో పర్యటిస్తున్న చైర్మన్ గఫార్, కమిషనర్ నారాయణరావు

కనిగిరి రూరల్: పట్టణంలో శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 12వ వార్డు మంగలిమాన్యం, కాశిరెడ్డి కాలనీ తదితర ఏరియాల్లో బుధవారం చైర్మన్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, కౌన్సిలర్ శ్రీ రాం సతీష్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్లు, విద్యుత్ లైట్లు, స్తంభాలు, వాడుకనీరు, పారిశుధ్య సమస్యలను చైర్మన్, కమిషనర్‌లకు విన్నవించారు. అనంతరం చైర్మన్ గఫార్ మాట్లాడుతూ దశలవారీగా అన్ని వార్డుల్లో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపల్, విద్యుత్ ఏఈలు కోటేశ్వరరావు, పవన్‌కుమార్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయితో నీటి సమస్యకు పరిష్కారం

పామూరు: ఇంటింటికీ కుళాయిల ద్వారా నీటి సమస్య పరిష్కారమవుతుందని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్.సెంట్రింగ్ చాంద్‌బాషా, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా అన్నారు. మండలంలోని కొత్తపల్లెలో రూ.9 లక్షలతో వేయనున్న ఇంటింటికీ కుళాయి పనులను బుధవారం వారు ప్రారంభించారు. కోఆప్షన్ నాయబ్‌రసూల్, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, జే.గోవిందయ్య, షేక్.నాయబ్‌రసూల్, కోటా వెంకట క్రిష్టారెడ్డి, కె.వెంకటస్వామిరెడ్డి, కందుల శివరామిరెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, సీహెచ్.మల్లికార్జున, మితికాల బాలక్రిష్ణ, జి.నవీన్‌రెడ్డి, కుందురు మాల్యాద్రిరెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఇంటింటికీ కుళాయి పనులు ప్రారంభిస్తున్న నాయకులు

ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత అవసరం



మాట్లాడుతున్నబ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు

టంగుటూరు: ప్రజలు ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని కాకుటూరివారిపాలెం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు రుణాలు, ప్రభుత్వం అందిస్తున్న ఇన్సూరెన్సులు తదితర విషయాలను వివరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సురేంద్ర, కళాజాత బృందం పాల్గొన్నారు.

నేడు ధరల స్థిరీకరణ నిధి సమావేశం

కందుకూరు: వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను సమీక్షించేందుకు నిర్వహించే ధరల స్థిరీకరణ నిధి సమావేశంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో గురువారం సాయంత్రం 4గంటలకు జరుగుతుందని ఏఎంసీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొంటారని, వ్యవసాయ అనుబంధ శాఖలన్నీ తగిన వివరాలతో సమావేశానికి రావాలన్నారు.